

స్ఫూర్తి

# ఆశాగానం

బలివాడ కాంతారావు




రాజేశ్వర్రావు ఉరఫ్ రాజు, పట్నంలో పుట్టాడు, పెరిగాడు, బ్రతుకుతున్నాడు. ఈ పల్లెటూరి ప్రయాణం స్నేహితుని పెళ్లికోసమైనా, వాడు ఆపల్లెలో అందం చిందిన అతివల అపురూపవమైన రూపాలనుకళ్లకు కట్టినట్లు వర్ణించడంచేత, యౌవ్వనపు వూపుతో ఒంటరిగా బయలుదేరాడు. ఏముంది? రైలు ఫలానా స్టేషనులోదిగు. స్టేషనుదాటి నాలుగడుగులు వేస్తే బస్సు స్టాపువుంటుంది. నరసన్నపేట వెళ్లేబస్సు యెక్కి కూర్చుంటే ఒకగంటలో ఆ పల్లెని



చీకటి పడినా నరసన్నపేట బస్సు రాలేదు. రానురాను ఒక్కొక్కరూ ఒక్కొక్క చినుకులా చేరి పెద్దవాన వచ్చినట్టు మాటలతో హోరెత్తిస్తున్నారు. ఈ ప్రదేశంలో తన ఉన్నతమైన బతుకును రాజు ఎవరితో చెప్పుకోగలడు? ఎవరితో చెప్పుకుంటే ఎవరు వింటారు? తనకేదో గొప్ప అన్యాయం జరిగిపోయినట్లు బాధపడి పోతున్నారు

చేరుకుంటావు. అంత సులువుగా ప్రయాణం అయిపోతుందన్నట్లు చెప్పాడే నిరంజన్ - ఇదేమిటి యీ బస్సుకోసం యీ నిరీక్షణ?

బస్సులబదులు లారీలు తిరుగుతున్నాయ్. చుట్టూ పరిసరాలు చెత్తమయం. దగ్గరలోనున్న కాఫీ కొట్టునించి చాలసేపు చెవులు చిల్లులు చేసే కొత్త కొత్త సినీమాడాన్సుపాటలు. అక్కడనించే రోడ్డుమీదకు వదలిన కుళ్ళునీరు కంపు కొట్తోంది. ఒకప్పుడు బస్సు రాకపోతే యీ వూర్లో తలదాచుకోడానికి యెక్కడా ఒక లాడ్జింగుహౌసు వున్నట్లు లేదు. రైలు ప్లాటుఫారమే గతేమో? పానీటాక్సీలో పోదామంటే యెదరగా యెడ్లబళ్లే కదలుతున్నాయ్. సుడిగాలికి ఆరోడ్డుధూళియెగిరి, కళ్లనుమండించి, వూపిరితిత్తుల్లోనికి చేరగానే అదేపనిగాదగ్గాడు. కోపంవచ్చింది. ఎవరిమీద కక్కాలి? ఎదరగాపెళ్లికొడుకు లేడు. కళ్లుతెరిచేసరికి కోయదొరనిల్చున్నాడు. అదేపనిగా రాజుముఖం చూస్తూ ముందుకు జరగబోయే మంచిని వర్ణిస్తున్నాడు. పోవయ్యా అంటే పోడు. ఈ నరకంలో వీడొక యమకింకరునిలా

దాపరించాడు?"పోతావా పోవా?" అని అరిచాడు. వాడు నీఖాతరు నాకేం అన్నట్లు "కోపంతో నీమూతిని కాల్చుకోకయ్యా" అని అరచిమరీ కదిలాడు. తనలాయెందరో వాడిని పొమ్మని చెప్తుంటే వుత్సాహం - ఐనా ఆచివర్లో ఒకడు. వాడి తెల్లని పైజామాలాల్చీయే స్పష్టంగా కనిపిస్తోంది. కోయదొర అన్నమాటలే వినిపిస్తున్నాయి గానీ పైజామా మనిషియిచ్చిన డబ్బెంతో కనపడలేదు.

చీకటిపడినా నరసన్నపేట బస్సురాలేదు. రానురాను ఒక్కొక్కరూ ఒక్కొక్క చినుకులా చేరి పెద్దవాన వచ్చినట్లు మాటలతో హోరెత్తిస్తున్నారు. ఈ ప్రదేశంలో తనవున్నతమైన బ్రతుకును రాజుయెవరితో చెప్పుకోగలడు? ఎవరితో చెప్పుకుంటే యెవరు వింటారు? తనకేదో గొప్ప అన్యాయం జరిగిపోయినట్లు బాధపడి పోతున్నాడు. ఈలోగా బస్సురానూవచ్చింది అంతదూరంలో ఆగిన బస్సును అందుకోడానికి ప్రజపరుగులు తీసారు. అలా చూస్తుండగానే బస్సుకదలి పోయింది. ఇంకేందారి? ఇంకో బస్సువుందా? ఉంటే యెప్పుడు? ఎవర్ని అడిగితే తెలుస్తుంది? తనలానే బస్సు యెక్కకుండా యెవడో వుండిపోయాడు. నిదానించి చూస్తే మరెవడో కాదు. వాడే - ఆపైజామా మనిషి. ఇంత మందిలో ఆకోయదొర అబద్ధాలు విని దానం చేసినవాడు వీడేకదా! వీడిని యెందుకు అడగాలి? వాడే మాటాడుతాడనుకుంటే అసలు తనవేపేచూడటంలేదు. తనగురించి వీడికేం తెలుసు? తెలునుకుంటే మంచిదనుకుని "నాకారులో రావలసింది. నిరంజన్ బస్సు సులువుగా దొరుకుతుందన్నాడు. వాడిమాటలు నమ్మిమోసపోయాను" తనలో తను అనుకోవలసిన మాటలు వాడికి వినిపించేటట్లు బయటకే అన్నాడు.

వాడు మాటాడలేదు. ఏవూరనైనా అడగలేదు. వీడికి చెవుడా? మరికాస్తగట్టిగా "మాస్వంతమేడలో హాయిగా టి.వీ.లో సినిమా చూస్తూగడపవలసిన సమయంయిది. ఇక్కడ చిక్కుకున్నాను. ఇంకొక బస్సు వుందో లేదో?" అన్నాడు.

కాస్సేపు ఆగినా జవాబు రాకపోవడంతో "ఏమయ్యా! నామాటలు వినిపిస్తున్నాయా?" కాస్తవిసుక్కుంటూ అంటే "మీలో మీరు అనుకుంటే నేను వినటం యేం సబబు?" అన్నాడు పైజామా మనిషి.

"నరసన్నపేట వెళ్లడానికి యింకో బస్సు వుందా?"

"నేనూ దానికోసమే వున్నాను"

"అదైనా ఖాళీగా వుంటుందా?"

"ఏమో?"

కొంతసేపయ్యాక

"బతకడానికి యేం చేస్తుంటావు?"

"అడుక్కుంటుంటాను"

"నమ్మను"

"సమయం బట్టి బట్టల వేషం మారుస్తుంటాను"

"అడుక్కున్నవాడివైతే, యింకో అడుక్కున్న వాడికి దానం చేస్తావా?"

"ఎవడువాడు?"


"ఆమోసగాడు - కోయవాడు"

"వాడూ బతకాలికదా?"

"వాడి మాటలు నమ్ముతావా?"

"నమ్ముతాను"

"నమ్మడానికి వాడు చెప్పిన దానిలో ఒక్కనిజంవుందా?"




"వుంది"

"ఏమిటది?"

"నాకుత్వరలో కళ్యాణ యోగం వుందన్నాడు'

"అడుక్కున్నవాడినంటున్నావు. పెళ్లిచేసుకుని పిల్లలను యెలా పోషిస్తావ్? ఏం సుఖపెడ్తావ్"

జవాబు చెప్పలేదు.

"నా ప్రశ్నకు జవాబు?" అని రెట్టించాడు రాజు.

"జవాబు చెప్పమంటారా? ఎవరి సుఖంవారిది"

"నీకు యేది సుఖం తెస్తుంది?"

"మంచి పాటలు వింటే "అని చెప్పి కాస్సేపు చిన్నకూనిరాగం తీసుకున్నాడు.

"నివ్వూ పాడతావా? ఏదీ - ఆకూనిరాగాన్నే పాటగా పాడు" అన్నాడు. మౌనం దాల్చినవాడిని చూసి

"పాడితే నీకు యైదు రూపాయలిస్తాను."

"దేనికైనా ఒక సమయం వుంటుంది కదండీ"

అని యింకేమీ అడిగినా, యేమన్నా ఆవ్యక్తి మూగవానిలా మాటాడలేదు. ఆముఖంకన్నా ఆదుస్తులే స్పష్టంగా కనిపిస్తున్నాయి. అలా చూస్తుండగా పొగవుతున్న మనుషులు అడ్డువచ్చారు. వీళ్లంతా ఆబస్సుకే వెళ్తున్నట్లుంది. ఇక యిక్కడమర్యాదకు చోటులేదు. కండబలం వుపయోగించి, పరుగెత్తి లోనికి దూసుకపోవలసిందే. లేకపోతే యీ రాత్రంతా యిక్కడ బాధపడాలి.

ప్రవేటు బస్సురానేవచ్చింది. ఇదివరకటి బస్సులాకాకండా యిది యెదరగానే ఆగింది. ప్రయాణీకులతోపులాటలో తనూ తనబట్టలూ నలిగిపోయాయి. లోనికి యెలాగో చొచ్చుకుంటే అప్పటికే జనం కిక్కిరిసి నిల్చొనివున్నారు. పల్లెటూరిజనమే. చుట్టల పొగలు వుక్కిరి బిక్కిరి చేస్తున్నారు. ఊపిరి సలపటంలేదు. వేగంగాబస్సు కదిలితే కాస్తగాలివీచేది. తన దుస్తులు చూసి యితను పై అంతస్తుమనిషన్నగౌరవంతో మర్యాదనైనా సీటుచివర్లోనైనా కూర్చోమని యెవరూ అనలేదు. అలాంటప్పుడు మెల్లగా ఆ పైజామా మనిషి బస్సులో కాలుపెట్టాడు. అతనొక మంత్రివర్యుడన్నట్లు అందరూ మర్యాదయిస్తుంటే యితను అడుక్కున్నవాడినని అబద్ధం చెప్పాడని పించింది. ఒకరుకాదు-యిద్దరు ముగ్గురు లేచి పైజామా మనిషిని సీటులో కూర్చోబెట్టడం ఆమసగవెలుగులో చూసాడు.

రాజుకు కన్నుకుట్టింది. ఈ దృశ్యాన్ని సహించలేక పోయాడు. "అడుకున్నవాడినని చెప్పాడు. నిజమా?" అని ప్రక్కవాడిని అడిగాడు. ఆమాటలు వినిపించనట్లువాడు వూరుకున్నాడు. ఇంతలో బస్సుబడబడ శబ్దం చేస్తూ కదలటం వలనమాటాడటానికి అవకాశం లేకపోయింది. మనుషులు ఒకరిమీదకు ఒకరు ఒరిగిపోతున్నారు. అంతస్పీడులో బస్సుయెక్కడ బోల్తాపడు తుందో నన్నభయం రాజులో కలిగింది.

కండక్టరుతోసుకుంటూ టికెట్ టికెట్ అంటూ రాజు ముందు నిల్చున్నాడు. వెనుక జేబులో వర్సుతియ్యడానికి వెళ్తేలేదు. "ఎవరోనా పర్సుకాజేసారు"అన్నాడు. ఒకవేపు చిరాకు కోపం దహించివేస్తుంది. ఇంకోవేపు బస్సులో వచ్చిన వాఖ్యానాలు కఠోరంగా వున్నయ్.

"టికెట్ తీసుకోకపోతే మధ్యను యే అడవిలోనో దించెయ్యాలి. వెతకండి - ఎక్కడ పడేసారోపర్సు" "ఎవరోపట్టపు మనిసి లాగున్నాడు. ఇక్కడ అడుక్కున్నా యెవరిస్తారులే" అని యింకో కూర్చున్నవాని వాఖ్య.

పశువులను రవాణా చేసే బస్సులో తను వున్నానని రాజులోన యేడ్చు కుంటున్నాడు. ఈ పరిస్థితికి కారకులెవరు? ఒకడు నిరంజన్ అయితే రెండోవాడు-వాడూ పెళ్లికొడుకేకదా - పాడితే యైదు రూపాయలిస్తానన్నానుకదా. నాదగ్గర బాగా డబ్బుందని పోల్చుకున్నాడు. ఆ రద్దీలో నా పర్సు కాజేసి, యేమీ తెలియనట్లు చివరకు యీ అడుక్కున్నవాడు వచ్చాడు. ఆలేచిన మనుషులు వాడి జేబుదొంగల ముఠాలోని వాళ్ళే అయ్యుంటారు" ఇలా అనుకుని ఆదగ్గర్లో వుండటం యిష్టంలేక ముందుకు డ్రయివరు వేపు వెళిపోయాడు. మధ్యలో బస్సు రెండు చోట్ల ఆగింది. తను యెవరోయీకండక్టర్‌కు తెలియ జెప్పాలి. బస్సుకదలుతూనే వుంది. గతకులరోడ్డు మీద మనుషులను అక్కడక్కడ యెత్తికుద వేస్తోంది. ఒక చోట తనతల బస్సుపై కప్పుకు తగిలేటంత యెత్తుకు యెగిరిపోయాడు. తల నింపుగా జుత్తులేక పోతే గాయం తగిలేదే. ఏదో పీడకలగని తెలివి తెచ్చుకుని ఆలోచించినట్లు ఆలోచనలో పడ్డాడు. "ఇన్నాళ్లూ తను సుఖంగా బ్రతుకుతున్నాననుకున్నాడే. అదే సుఖమైతే యీనాడు యీకష్టాలను యెదుర్కొనే మనోబలం ప్రసాదించేది కదా!"

అర్జించే అవసరంలేకుండా రాజుతండ్రి అన్నీ సమకూర్చిపోయాడు. ఏదీ అర్జించని తను సుఖాన్ని మాత్రం యెలా అర్జించగలడు? అనుకున్నాడు.

కండక్టర్ని పిల్చాడు. రాగానే "రేపుఉదయం యెన్ని గంటలకి నేను వెళ్లేవూరు వేస్తారు?"

"ఉదయం యేడుగంటలకి"

"మీరు నమ్మండి నమ్మకపోండి. నాపర్సు రద్దీలో కాజేసాడు. నాదగ్గరవున్నది యీ రిష్టువాచీ. ఇది మీదగ్గరవుంచండి. రేపు ఉదయం మీ డబ్బుమీకిచ్చి నావాచీ తీసుకుంటాను."

"మీ చార్జి వరహాలు యిచ్చేసాడు"

"వరహాలెవరు? ఆతెల్లనిపైజామా లాల్చీ వేసుకున్నవాడా?"

"అవును"

"వాడా? ఆ అడుక్కున్నవాడా? వాడెందు కివ్వాలి? నాపర్సును కాజేసి వుంటాడు. వాడే-వాడిడబ్బువాడికి యిచ్చేయండి" కోపంగా ప్రవాహంగా మాటాడితే.

"వాడిస్టాపులో అప్పుడేదిగి పోయాడు".

"ఇదిగో నావాచీ వుంచండి. వాడి డబ్బువాడికి తిరిగి యివ్వండి. ఆజేబుదొంగ చేత టికెట్ తియ్యించుకునే అవసరం నాకు లేదు"

"మేం డబ్బు తీసుకుంటాంగానీ - వాచీలు తీసుకోం మీరెవరోగానీ - వరహాలువేపు నిదానంగా చూడలేదనుకుంటాను"

"చూస్తే తెలిసినదేమిటి?"

"ఒక గుడ్డివాడు మీ జేబు కొట్టేసాడంటే యెలానమ్మమంటారు?"

"గుడ్డివాడా? అసలే కనిపించదా?"

"వెలుగుంటే కొద్దిగా మసగ్గా కనిపిస్తుందట' అందుకే అడుక్కుంటున్నాడన్నమాట"

"ఊరికనే అడుక్కోవడటం లేదండీ? ఈ చుట్టుపట్ల అతనికి జూనియర్ ఘంటసాల అని బిరుదుయిచ్చారండీ. చక్కగాపాడి యిచ్చింది పుచ్చుకుని - ఎందరికో అతనికి తోచిన సహాయం చేస్తుంటాడండీ"

బస్సుఆగింది - రాజు దిగాడు. బస్సు ముందుకు కదలిపోయింది. అలా చీకటిలో నిల్చుండిపోయాడు. అంతదూరాన దీపాల వెలుగు. అదే పల్లె అని తెలుసుకున్నాడు. అక్కడున్న అతివల మీద దృష్టిలేదిపుడు. ఆకాశాన మెరిసే చుక్కలు దిగివచ్చి తొంగిచూసి దరహాసం చేస్తున్నట్లు వెలిగిపోతున్నాయి. ఈ నిశ్శబ్దనిశీధిలో యెక్కడ నించో శ్రుతితప్పని మధురగానం. అది దరిద్రనారాయణుని అభయాన్నపు కదలిక నాదంలా వుంది. ఆరాగం ఆశారాగంగా తనలో చొచ్చుకుని శరీరాన్ని ఒక్కసారిగా పులకరింప జేసింది. పట్నంలో ఆకారు, యిల్లు, టి.వీ. పుష్టికర మైన ఆహారం, మత్తెక్కించే పానీయం - యిన్నాళ్లూ సుఖాన్నిచ్చే వనుకున్న వేవీ యిలాంటి మధురానుభూతి? తనలో ఒక్కసారైనా సృష్టించలేదు. ఈరాగం మరేదీకాదు - వరహాలు తీసిన కూనిరాగం ఇప్పుడు విశ్వవిలీన రాగమైవినిపిస్తోంది. ఈ ఆనందానుభూతే అసలైన సుఖమని తెలుసుకుని పల్లెవేపునడిచాడు.

